https://vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
పేజీలు : 12
మంగళవారం అక్టోబర్ 10-2023
https://vijayamdaily.com

# దాసుడికే పట్టం..!






## టెన్షన్ పెడుతున్న వైరా కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక

- రేసులు 'ఆ నలుగురు'
- పార్టీ కోసం పనిచేసిన భట్టి దాసుడు
- నాకే వస్తుందంటున్న బాలాజీ నాయక్
- పొంగులేటి పై ధీమాగా గిరిజన బిడ్డ
- రేణుక ఆశీస్సులతో రాముర్తి
- కన్ఫ్యూజన్‌లో కాంగ్రెస్ శ్రేణులు
- టిక్కెట్ వస్తే గెలుపు తథ్యమంటున్న వైరా ప్రజలు
- సర్వేలన్నీ ఆయన వైపై..?
- ఇంతకు ఆయనేవ్వరు..?

2లో..

వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో కలవరం మొదలైంది.. కార్యకర్తల్లో టెన్షన్ నెలకొంది.. అతి కొద్ది రోజుల్లోనే టిక్కెట్ల ప్రకటన ఉంటుందని అనుకుంటున్న తరుణంలో హస్తం పార్టీలో ఆయోమయం ఏర్పడింది.. కాంగ్రెస్ పార్టీ రేసులో ఆ నలుగురు ఉండగా, అందులో ఎవరికి టిక్కెట్ వస్తుందనే ఉత్కంఠ వైరా నియోజకవర్గ శ్రేణుల్లో కలవరపెడుతోంది.. ఒక్కోక్కరు ఒక్కో నాయకుడికి దాసులై  పట్టువీడకుండా పైటింగ్ చేస్తున్న నేపథ్యంలో  టిక్కెట్ పోరులో నెగ్గేదేవ్వరు..? తగ్గేదేవ్వరు..? వైరా నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిత్వంపై 'విజయం' పత్రిక ప్రతినిధి అందించే ప్రత్యేక కథనం ఇది...

## తెలంగాణలో మోగిన
# ఎన్నికల నగారా

- షెడ్యూల్‌ను ప్రకటించిన కేంద్ర ఎన్నికల సంఘం అధికారి రాజీవ్ కుమార్
- నవంబర్ 30న పోలింగ్.. డిసెంబర్ 3న ఫలితాలు
- నవంబర్ 3న నోటిఫికేషన్ విడుదల..అదే రోజు నుంచి నామినేషన్లు
- ఒకే రోజున అన్ని నియోజకవర్గాల్లో పోలింగ్
- ఐదు రాష్ట్రాల్లో ఒకే సారి డిసెంబర్ 3 న ఫలితాలు
- ప్రకటించిన కేంద్ర ఎన్నికల సంఘం

4లో..



(న్యూఢిల్లీ-విజయం న్యూస్)

దేశంలోని ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. ఐదు రాష్ట్రాల్లో విడతలవారిగా ఎన్నికలను నిర్వహిస్తున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం అధికారి రాజీవ్ కుమార్ తెలిపారు. సోమవారం నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందన్నారు. న్యూఢిల్లీలోని కేంద్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరాం రాష్ట్రాలకు ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది.



# ఖమ్మం జిల్లాలో రూ.12.40లక్షల భారీగా నగదు పట్టివేత


- వైరాలో రూ.5లక్షలు, తల్లాడలో రూ.5లక్షలు, కొణిజర్లలో రూ.2.40లక్షలు పట్టివేత
- ఏపీకి చెందిన నేత వద్ద కారులో నిల్వ ఉన్న నగదు పట్టివేత
- కోడ్ అమలైన గంటలోపే పోలీసుల తనిఖీలు
- ఎన్నికల కోడ్ అమలుతో పోలీసుల ముమ్మర తనిఖీలు
- మండల కేంద్రాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేసిన పోలీసులు

4లో..

(వైరా/ఖమ్మం-విజయం న్యూస్)

ఒక వైపు ఐదు రాష్ట్రాలకు కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల నగారా మోగించింది.. సోమవారం మధ్యాహ్నం 12గంటలకు విలేకర్ల సమావేశంలో ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు మరో నాలుగు రాష్ట్రాలకు ఎన్నికలను ప్రకటించగా షెడ్యూల్ విడుదలైన మరుక్షణమే ఎన్నిలక ప్రవర్తన నియమావళి అమల్లోకి వస్తుంది.. అయితే ఎన్నికల కోడ్ అమలైన గంటలోపే ఖమ్మం జిల్లాలో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టగా నమ్మలేని విధంగా భారీ నగదు దొరికింది. ఖమ్మం జిల్లాలో మొత్తం మూడు ప్రాంతాల్లో రూ. 12.40లక్షల నగదును పోలీసులు పట్టుకున్నారు.  వైరా నియోజకవర్గంలో కారులో నిల్వ ఉన్న రూ.5లక్షల నగదును

# దాసుడికే పట్టం..?



**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

గిరిజన నియోజకవర్గం.. ఖమ్మం జిల్లా కేంద్రానికి కూసింత దూరంలో ఉంటూ అభివద్ధి వైపు అడుగులేసిన నియోజకవర్గం వైరా నియోజవర్గం.. అన్ని సామాజిక వర్గాలకు నిలయమైన వైరా నియోజకవర్గంలో విచిత్ర రాజకీయ ఫలితాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది.. 2009లో ఢిలిమిటేషన్ సందర్భంగా ఖమ్మం నుంచి విడిపోయి ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పడిన ఈ నియోజకవర్గం అనేక రాజకీయ మార్పులకు నిలయంగా మారింది.. నియోజకవర్గ ఏర్పాటైన నాటి నుంచి నేటి వరకు మూడు సార్లు ఎన్నికలు జరిగితే , మూడు సార్లు కూడా విచిత్రమైన ఫలితాలు నిలయంగా మారింది.. మొదటిగా సీపీఐ పార్టీకి స్థానమిచ్చిన వైరా నియోజకవర్గ ప్రజలు, ఆ తరువాత వైసీపీ పార్టీ అభ్యర్థిని గెలిపించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిని గెలిపించిన వైరా ప్రజలు, రాబోయే ఎన్నికల్లో ఏ పార్టీని గెలిపిస్తారో..? అనేది సస్పెన్షన్ గా మారింది.. జాతీయ పార్టీలని, అగ్ర పార్టీలని గొప్పలు చెప్పుకుంటున్న బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు వైరాలో స్థానం సాధించలేకపోయాయి.. రాబోయే ఎన్నికల్లో ఈ మూడు పార్టీల అభ్యర్థులే పోటీ చేసే అవకాశం ఉండగా వైరా ప్రజలు ఏ పార్టీకి పట్టం గడతారో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది..


## కాంగ్రెస్ బరిలో నిలుస్తుందా..?

వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందనే చెప్పాలి.. గత రెండు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి లేకపోవడంతో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు ఘన విజయం సాధించారు..2009లో మహాకూటమి పేరుతో టీడీపీ,సీపీఎం,సీపీఐ పార్టీలు బలపర్చిన సీపీఐ అభ్యర్థిగా బానోతు చంద్రావతి, కాంగ్రెస్ అభ్యర్థి రాంచంద్రునాయక్ పై విజయం సాధించారు. 2014లో కాంగ్రెస్,టీడీపీ పొత్తుల్లో భాగంగా టీడీపీ పార్టీకి అవకాశం ఇచ్చారు. అప్పుడు బానోతు బాలాజీ పోటీ చేయగా, వైసీపీ అభ్యర్థి మదన్ లాల్ విజయం సాధించారు. హస్తం గుర్తు లేకపోవడంతో కాంగ్రెస్ శ్రేణులందరు వైసీపీ అభ్యర్థికి మద్దతు తెలిపారు. 2018లో కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ పొత్తుల్లో భాగంగా సీపీఐ పార్టీకి అవకాశం కల్పించగా, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన రాములు నాయక్ విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ రాములు నాయక్ కు సంపూర్ణ మద్దతు తెలిపారు. అయితే ఈ సారి కూడా వైరా నియోజకవర్గాన్ని సీపీఐ పార్టీ కోరుకుంటుంది. కాంగ్రెస్, సీపీఐ పార్టీలు పొత్తు కుదిరితే వైరాను సీపీఐకి కేటాయించాలని అడుగుతున్నారు. కానీ ఈ సారి కచ్చితంగా కాంగ్రెస్ బరిలో నిలిచే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎందుకంటే సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ స్వంత నియోజకవర్గం అది. అందుకే వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిని బరిలో దించేందుకు భట్టి విక్రమార్క పట్టుపడుతున్నట్లు తెలుస్తోంది.

## వైరా కాంగ్రెస్ రేసులో 'ఆ నలుగురు'



వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు ఆశావాహులు భారీగానే ఉన్నారు. మొత్తం 15మంది దరఖాస్తు చేసుకోగా అందులో మాలోతు రాందాసునాయక్, పాలకుర్తి నాగేశ్వరరావు, బానోతు బాబు, బానోతు బాలాజీ నాయక్, ధరావత్ రామూర్తి నాయక్, బానోతు సైదేశ్వరరావు, లకావత్ చందర్ నాయక్, బంఢ రాంబాబు, అంగోతు శ్రీమన్నారాయణ, బానోతు విజయ బాయి, దుంగ్రోతు వెంకటేశ్వరావు, కుటాడి కుమార్, లకావత్ సైదులు, భూక్యా బిక్షపతి రాథోడులు దరఖాస్తు చేసుకున్నారు. కానీ ప్రధానంగా 'ఆ నలుగురే' అభ్యర్థి రేసులో ఉన్నట్లు తెలుస్తోంది.. మాలోతు రాందాసునాయక్, బానోతు బాలాజీ నాయక్, బానోతు విజయబాయి, ధరావాత్ రామూర్తి నాయక్ లు రేసులో ఉన్నారు. అయితే ఈ నలుగురికి వారి వారి అభిమాన నాయకులు అండగా నిలుస్తున్నారు. మాలోతు రాందాసు నాయక్ కు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అభయం ఇస్తుండగా, బాలాజీ నాయక్ కూడా భట్టి విక్రమార్కను నమ్ముకుని ఉన్నారు. అయితే బాలాజీ నాయక్ కు రేవంత్ రెడ్డితో సంబందాలు ఉన్నట్లుగా, ఆయనతో కూడా చర్చిస్తున్నట్లుగా తెలుస్తోంది.. ఇక బానోతు విజయబాయి కి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అండదండలు మెండుగా ఉన్నాయి. గతంలోనే ఆయన వైరాకు అభ్యర్థిగా విజయబాయిని పొంగులేటి ప్రకటించిన సంగతి తెలిసింది. రామూర్తి నాయక్ కు మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి సంపూర్ణ అభయం ఇస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ నలుగురిలో ఎవరు.. కాంగ్రెస్ అభ్యర్థి..??



## దాసుడికే పట్టం కడతారా..?

వైరా నియోజకవర్గంలో గత పదేళ్లుగా అధికారంలో లేకపోయినప్పటికి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని, కార్యకర్తలకు అండగా నిలుస్తూ పార్టీ కార్యక్రమాలు చేస్తున్న ఏకైక లీడర్ మాలోతు రాందాసు నాయక్. భట్టి విక్రమార్కకు భక్తదాసుడిగా రామదాసు పనిచేస్తూ భట్టి విక్రమార్క కార్యక్రమాలతో పాటు వైరా నియోజవర్గంలో, జిల్లాలో జరిగే కాంగ్రెస్ కార్యక్రమాలకు డబ్బులను ఖర్చు చేస్తూ నడిపించారు. ప్రజలందరికి దగ్గరగా ఉంటూ కార్యకర్తలకు భరోసానిస్తూ వస్తున్నారు. దీంతో రాందాసును సీఎల్పీ నేత భట్టి విక్రమార్క దాసుడు అని ఖమ్మం జిల్లాలో పిలుస్తుంటారు. ఈ క్రమంలోనే ఆయనకు పీసీసీ సభ్యుడిగా, జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షుడిగా నియమించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా కమిటీ కూడా రాందాసుకు సంపూర్ణ మద్దతు ఉన్నట్లు తెలుస్తోంది. టిక్కెట్ కచ్చితంగా వస్తుంది..నీ పని చేసుకో అంటూ భట్టి విక్రమార్క అనేక మార్లు చెప్పినట్లు సమాచారం. అందుకే విక్రమార్కుడి దాసుడికే టిక్కెట్ ఖాయమంటూ జిల్లాలో ప్రచారం జరుగుతోంది..అయితే రాందాసు నాయక్ ముక్కుసూటి మనిషి అని అదే ఆయనకు ఇబ్బందులు తెచ్చిపెడుతున్నాయని చెబుతున్నారు. డబ్బులు పెట్టే విషయంలో మట్టుగా వ్యవహరిస్తారని, సహాయం చేసే విషయంలో చిల్లరగా చూస్తారని అనుకుంటున్నారు. ఇదిలా ఉంటే బానోతు బాలాజీ నాయక్ కూడా తనకే టిక్కెట్ వస్తుందని ధీమాగా ఉన్నారు. భట్టి విక్రమార్క పాద యాత్రకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు చెప్పుకుంటున్న ఆయనకు టిక్కెట్ కచ్చితంగా ఇస్తానని మాటిచ్చినట్లుగా ప్రచారం చేస్తున్నారు. అందుకే ప్రచార వాహనాలను కూడా తయారు చేసుకున్నట్లు తెలుస్తోంది.. అంతే కాకుండా ఇంటింటా సోనియమ్మ చీరే..సారే అంటూ చీరెలను పంపిణి చేస్తున్నారు. అంతేకాకుండా జిల్లా నాయకత్వంలోని కొందరు నాయకులు బాలాజీకి సపోర్టు చేస్తున్నట్లు తెలుస్తోంది.. ఇక బానోతు విజయబాయికి మాజీ ఎంపీ, ఎన్నికల ప్రచార కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అండదండలు ఉన్నట్లుగా, ఆయన ఆమె కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.



మహిళా కోటాలు విజయబాయికి టిక్కెట్ వస్తుందనే ప్రచారం జరుగుతుంది. అలాగే కేంద్రమాజీ మంత్రి రేణుక చౌదరి బలంగా మద్దతు తెలిపే అభ్యర్థుల్లో మట్టాదయానంద్, రామూర్తి నాయక్. వారి ఇద్దరికి టిక్కెట్ ఇవ్వాలని రేణుక చౌదరి బిగ్ పైట్ చేస్తున్నారు. ఇప్పటికే జాతీయ స్థాయిలో ఏఐసీసీ అగ్రనాయకులందర్ని కలిసి రేణుక చౌదరి పట్టువీడని విక్రమార్కురాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే వీరందరిలో ఎక్కువగా రాందాసు నాయక్ కు అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది..

## సర్వేలో దాసుడికే అవకాశం..?

వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇటీవలే సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో బీఆర్ఎస్, కాంగ్రెస్ లో ఎవరు గెలుస్తారనే ప్రశ్నకు 75శాతం కాంగ్రెస్ గెలుస్తుందని వచ్చినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ లో ఎవరు అభ్యర్థి అయితే గెలుస్తారానే ప్రశ్నకు రాందాసు నాయక్ కు 41శాతం, బాలాజీ నాయక్ కు 29శాతం, విజయబాయికి 18శాతం, రామూర్తి నాయక్ కు 12శాతం వచ్చినట్లుగా విశ్వసనీయ సమాచారం. అలాగే భట్టి విక్రమార్క చేయించిన సర్వేలో కూడా రాందాసు నాయక్ కు 35శాతం, బాలాజీకి 29శాతం, విజయబాయికి 16శాతం, రామూర్తి నాయక్ కు 20శాతం రాగా, బీఆర్ఎస్ పార్టీ చేసిన సర్వేలో రాందాసు నాయక్ 38శాతం, బాలాజీకి 30 శాతం, రామూర్తి నాయక్ కు 17 శాతం, విజయబాయికి 15శాతం వచ్చినట్లుగా తెలుస్తోంది. అయితే సర్వే ప్రకారం టిక్కెట్ ఇస్తే రాందాసు నాయక్ కు టిక్కెట్ వచ్చే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.. లేదంటే రేవంత్ రెడ్డి చెప్పినట్లుగా టిక్కెట్లు కేటాయిస్తే బాలాజీ నాయక్ కు, పొంగులేటి ప్రభావం కొనసాగితే విజయబాయికి, రేణుక మంత్రం అమలైతే రామూర్తి నాయక్ కు టిక్కెట్ వచ్చే అవకాశాలు లేకపోలేదు..

## కన్ఫ్యూజన్‌లో పార్టీ శ్రేణులు

వైరా నియోజకవర్గంలో 15మంది అశావాహులు కాంగ్రెస్ పార్టీ తరుపునా ప్రచారం చేస్తున్నారు. ప్రధానంగా ఆ నలుగురు ప్రచారంలో దూకుడుపెంచారు. దీంతో ఎవరికి టిక్కెట్ వస్తుందో అర్థంకానీ పరిస్థితి ఏర్పడింది.. కాగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరి వైపు తిరగాలో అర్థం గాకా కన్ఫ్యూజన్ లో ఉన్నారు. ఎవరి వైపు తిరిగితే ఎవరికి టిక్కెట్ వస్తుందో తెలియక ఆందోళన చెందుతున్నారు. మొత్తానికి వైరా నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉండగా, టిక్కెట్ ఎవరికి వచ్చిన కచ్చితంగా గెలిచే అవకాశాలు ఉన్నాయి.. అయితే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎవరికి టిక్కెట్ ఇస్తారో..? నెగ్గేదేవ్వరో..? తగ్గేదేవ్వరో..? కొద్ది రోజులు వేచి చూడాల్సిందే..?

ఖాళీల వివరాలు :
ఖమ్మం: స్టాఫ్ రిపోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పొ రేషన్, క్రైమ్, ఎడ్యూకేషన్.
పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.
మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.
సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్. సత్తుపల్లి టౌన్, ఎడ్యూకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్,
వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్. వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.
విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు , నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

# భద్రాచలం అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి పువ్వాడ హాజరైన ఎమ్మెల్యే పోడెం వీరయ్య, కలెక్టర్**

**(భద్రాచలం-విజయం న్యూస్)**

భద్రాచలం నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హామినిచ్చారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలో రూ. 15.10 కోట్లతో పలు అభివృద్ధి పనులకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. భద్రాచలం, చర్ల, వెంకటాపురం, దుమ్ముగూడెం, వాజేడు మండలాల్లో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు గాను భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నందు ఆయా పనులకు మంత్రి పువ్వాడ శంకుస్థాపన చేశారు. భద్రాచలం పట్టణంలో రూ. 2.60 కోట్లతో నిర్మించనున్న సెంట్రల్ లైటింగ్ మరియు సెంట్రల్ డివైడర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పట్టణంలో రూ. 50



లక్షలతో నిర్మించనున్న సమగ్ర కూరగాయల మార్కెట్ సముదాయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పట్టణంలో రూ .1.10 కోట్లతో నిర్మించనున్న సీసీ రహదారులు సీసీ డ్రైన్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. భద్రాచలం పట్టణంలో సుభాష్ నగర్ కాలనీ వద్ద రూ. 38 కోట్లతో నిర్మించనున్న మిగులు కరకట్ట నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పట్టణంలో ఏరియా హాస్పిటల్ నందు రూ. 21.50 లక్షలతో నిర్మించిన కిచెన్ కాంప్లెక్స్, సీసీ రోడ్స్ తదితర అభివృద్ధి పనులను ప్రారంభించారు. దుమ్ముగూడెం మండలంలోని వివిధ గ్రామాల్లో రూ. 1.50 కోట్లతో నిర్మించనున్న సీసీ రహదారులు సీసీ డ్రైన్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చర్ల మండలం చర్ల గ్రామ పంచాయతీ నందు రూ. 50 లక్షలతో సమగ్ర కూరగాయల మార్కెట్ సముదాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చర్ల మండలం నందు రూ. 1.50 కోట్లతో నిర్మించనున్న సీసీ రహదారులు సీసీ డ్రైన్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వెంకటాపురం మండల కేంద్రంలో రూ .1 కోటితో నిర్మించనున్న సెంట్రల్ లైటింగ్ సెంట్రల్ డివైడర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామం నందు రూ .73.50 లక్షలతో నిర్మించనున్న సమీకృత కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గొల్లగూడెం గ్రామంలో రూ .71.50 లక్షలతో నిర్మించనున్న రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మరికెల గ్రామంలో రూ .38.50 లక్షలతో నిర్మించనున్న రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వెంకటాపురం మండలంలోని వివిధ గ్రామాల్లో రూ. 1.66 కోట్లతో నిర్మించనున్న సీసీ రహదారులు చెరువుల అభివృద్ది పనులకు శంకుస్థాపన చేశారు. వాజేడు మండలంలోని వివిధ గ్రామాల్లో రూ. 1.50 కోట్లతో నిర్మించనున్న సీసీ రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పోదెం వీరయ్య, జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, జడ్పీ సీఈఓ విద్యాలత, ఎస్పీ వినీత్, డీసీహెచ్ ఎస్ రవిబాబు, పంచాయతీ రాజ్ డిఈ మంగ్య,



ఇరిగేషన్ శాఖ అధికారి వేంకటేశ్వర రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# కందాలకు ఓటు అడిగే హక్కులేదు

**నర్సింహులగూడెం, చౌటపల్లిలో గడపగడపకు కాంగ్రెస్**

**హాజరైన పొంగులేటి ప్రసాద్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు**

**(కూసుమంచి-విజయంన్యూస్):**

ఎమ్మెల్యే కందాలకు ఈసారి జరిగే ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గడప గడపకు కాంగ్రెస్ ప్రచార కార్యక్రమాన్ని కూసుమంచి మండలంలోని నర్సింహులగూడెం, చౌట్ పల్లి గ్రామాల్లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన గడప గడపకూ తిరుగుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీల గురించి వివరించారు. కాంగ్రెస్ తోనే సంక్షేమం సాధ్యమని వివరించారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచాక సొంత పనులు చక్కబెట్టుకోవడం కోసం పార్టీ మారిన ఘనుడు కందాల అని విమర్శించారు. పైసా అభివృద్ధి కూడా ఆయన హాయంలో పాలేరు నియోజకవర్గంలో జరగలేదని ఆరోపించారు. అలాంటి వ్యక్తి ఏ ముఖం పెట్టుకుని ఈసారి ఓటు అడుగుతాడని ప్రశ్నించారు. రాష్ట్రంలో కేసీఆర్ ను, పాలేరులో కందాలను ఇంటికి పరిమితం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మట్టె గురవయ్య, పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ, సూర్యనారాయణ రెడ్డి, బజ్జూరి వెంకట్ రెడ్డి, బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంలను పరిశీలించిన కలెక్టర్, సీపీ

**ఖమ్మం, అక్టోబర్9(విజయం న్యూస్)**

శాసనసభ ఎన్నికల దృష్ట్యా ఇవిఎంల భద్రత, రిషిప్షన్ కేంద్ర ఏర్పాటుకు ఖమ్మం రూరల్ మండలం పోనేకల్లు లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల, ఖమ్మం నగరంలోని సెయింట్ జోసఫ్ హైస్కూల్ లను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్‌తో కలిసి సోమవారం పరిశీలించారు. ఇవిఎంల భద్రతకు గదులు, భద్రత దృష్ట్యా చేపట్టాల్సిన చర్యల గురించి పరిశీలించారు. రిషిప్షన్ కేంద్ర ఏర్పాటు, భోజన ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్‌ల ఏర్పాటుపై కళాశాలలను చుట్టూ తిరిగి పరిశీలించారు. బ్యారికేడ్ల ఏర్పాటు విషయమై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు డిసిపి ప్రసాద్ రావు, మునిసిపల్ డిప్యూటీ కమీషనర్ మల్లేశ్వరి, ఏసీపీ లు గణేష్, బస్వారెడ్డి, ఎలక్షన్ డి టీ రవీందర్, అధికారులు తదితరులు ఉన్నారు.

# ఎన్నికల కోడ్‌ను తూచ తప్పకుండా అమలు చేయాలి

**సమీక్ష సమావేశంలో అధికారులకు సూచించిన కలెక్టర్**



**ఖమ్మం, అక్టోబర్ 9(విజయం న్యూస్):**

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూ.చ. తప్పకుండా అమలుచేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ఎన్నికల షెడ్యూల్ విడుదల పై సమావేశం నిర్వహించి, ఎన్నికల ప్రవర్తన నియమావళి పై కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ శాసనసభ సాధారణ ఎన్నికలకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని, తక్షణమే మోడల్ కండక్ట్ ఆఫ్ కోడ్ (ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వస్తుందని తెలిపారు. షెడ్యూల్ విడుదల తర్వాత 72 గంటలు అతిముఖ్యమని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆస్తులపై వాల్ రైటింగ్, పోస్టర్లు, హోర్డింగులు, బ్యానర్లు తదితరాలన్ని 24 గంటల లోపు, అన్ని పబ్లిక్ స్థలాల్లో ఉన్న వాటిని 48 గంటల్లో, ప్రయివేటులో ఉన్న వాటిని 72 గంటల లోపు తొలగించాలని ఆయన తెలిపారు. వెబ్సైట్‌లో రాజకీయ నాయకుల ఫోటోలు తొలగించాలన్నారు. ప్రభుత్వ వాహనాలు రాజకీయ అవసరాలకు వాడరాదన్నారు. ప్రభుత్వ అతిథి గృహాలు, హెలీప్యాడ్, ప్రభుత్వ మైదానాలు ఫస్ట్ కమ్ ఫస్ట్ కి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయరాదని, ప్రగతిలో ఉన్న పనులు మాత్రమే చేపట్టాలని ఆయన తెలిపారు. ప్రగతిలో ఉన్న, ఇంకనూ ప్రారంభించని క్రొత్త పనుల జాబితా సమర్పించాలన్నారు. కొత్త పనులు చేపట్టుట, ప్రకటించటం చేయరాదని ఆయన తెలిపారు. సి విజిల్ పర్యవేక్షణ చేయాలని, టోల్ ఫ్రీ నెంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. విద్యా సంస్థలు, విద్యార్థులు, యువతకు సి విజిల్ యాప్ పై విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఎన్నికల విధులు అత్యంత కీలకమని, ఏ దశలోనూ అలసత్వం వద్దని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం మునిసిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, ఎస్డీసి, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.



# అమలులోకి ఎన్నికల కోడ్

## ఫ్లెక్సీలు, బ్యానర్లు తొలగింపు

**ఏన్కూరు, అక్టోబర్ 9(విజయం న్యూస్):**

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడం, వెంటనే ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఎన్నికల కోడ్ అమలు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఏన్కూరు ప్రధాన సెంటర్ తోపాటు పలుచోట్ల ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను, బ్యానర్ లను తొలగిస్తున్నారు. గ్రామాల్లో కూడా ఫ్లెక్సీలు, బ్యానర్లను తొలగించేందుకు చర్యలు చేపట్టారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు సహకరించాలని అధికారులు కోరుతున్నారు. ఎలాంటి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయరాదన్నారు. ప్రభుత్వ భవనాల్లో సమావేశాలు నిర్వహించరాదని, ప్రభుత్వ వాహనాలను ఉపయోగించరాదని తహసీల్దార్ సిహెచ్.శేషగిరిరావు కోరారు.



# మెడికల్ కిట్లు అందజేత

**ఏన్కూరు, అక్టోబర్ 9(విజయం న్యూస్):**

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బిజెపి పార్టీ వైరా అసెంబ్లీ ఇంచార్జ్ బిపి నాయక్ ఆదేశాల మేరకు ఆ పార్టీ మండల అధ్యక్షుడు నల్లబోతు రమేష్ ఆధ్వర్యంలో సోమవారం మెడికల్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా మండల అధ్యక్షుడు రెంటపల్లి నారాయణ, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు బొల్లి వెంకటేశ్వర్లు, ధరావత్ రాజేందర్, బానోత్ వీరు, ఎర్పుల బిక్షం, వజినేపల్లి దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



# పొంగులేటితో తుమ్మల భేటి

## ఎన్నికల వ్యూహాలపై కసరత్తు

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్):**

తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసంలో ఆ పార్టీ నేత, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం భేటి అయ్యారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికల్లో అనుసరించాల్సిన అంశాలపై చర్చించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది సీట్లు సాధించేందుకు వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. రాష్ట్రంలో తమ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు అనుసరించాల్సిన విధివిధానాల గురించి మాట్లాడుకున్నారు.

# తెలంగాణలో మోగిన ఎన్నికల నగారా

**(మొదటిపేజీ తరువాయి..)**

ఐదు రాష్ట్రాల్లో 679అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. అంతేకాకుండా 16.14 కోట్ల మంది ప్రజలు ఓటు హక్కు వినియోగించుకుకోనున్నారు. 60లక్షల మంది కొత్త ఓటర్లు ఓటు హక్కును కల్గి ఉన్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభకు నవంబర్ 30వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. నవంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు సీఈసీ రాజీవ్ కుమార్ వెల్లడిరచారు. నవంబర్ 10వ తేదీ నుంచి నామినేషన్లను స్వీకరించనున్నారు. నవంబర్ 13న స్క్రూట్నీ, నవంబర్ 15న నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ, నవంబర్ 30వ తేదీన పోలింగ్ నిర్వహించి, డిసెంబర్ 3న కౌంటింగ్ చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణలోని 119 నియోజకవర్గాలకు ఒకే విడుతలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాజీవ్ కుమార్ పేర్కొన్నారు. అందుకు గాను తెలంగాణలో 35,356 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో 14,464 కేంద్రాలు పట్టణ ప్రాంతాల్లో ఉండగా, 20,892 గ్రావిరీణ ప్రాంతాల్లో ఉన్నాయని చెప్పారు. సగటున ప్రతి పోలింగ్ కేంద్రంలో 897 మంది ఓటర్లు ఉన్నట్లు చెప్పారు. 27,798 కేంద్రాల్లో (78 శాతం) వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు చేసినట్లు వెల్లడిరచారు. ఇక 597 పోలింగ్ కేంద్రాలను ప్రత్యేకంగా మహిళల కోసం ఏర్పాట్లు చేస్తున్నామని, అదేవిధంగా 644 మోడల్ కేంద్రాలు, మరో 120 పోలింగ్ కేంద్రాలను వికలాంగుల కోసం ఏర్పాటు చేయనున్నామని వెల్లడిరచారు. తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 6న పోలింగ్, రాజస్తాన్ లో, చత్తీస్ ఘడ్, మద్యప్రదేశ్, మీజోరం రాష్ట్రాల్లో పోలింగ్ నిర్వహించనున్నట్లు సీఈసీ అధికారి రాజీవ్ కుమార్ తెలిపారు. అక్టోబర్ న నోటిఫికేషన్ విడుదల చేయడంతో పాటు అదే రోజు నుంచి నామినేషన్ల ప్రక్రీయ కొనసాగుతుందన్నారు.

**నేటితో నిలిచిపోనున్న అభివద్ధి, సంక్షేమ పథకాలు**

కేంద్ర ఎన్నికల సంఘం అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ ను ప్రకటించడంతో ఎన్నికల ప్రవర్తన నియామవళి అమల్లోకి వచ్చినట్లైంది.. దీంతో తెలంగాణ రాష్ట్రంతో పాటు మధ్యప్రదేశ్, చత్తీస్ ఘడ్, రాజస్తాన్, మీజోరం రాష్ట్రాల్లో కూడా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినట్లైంది. కాగా సోమవారం నుంచి ప్రభుత్వ అభివద్ధి పనులకు, సంక్షేమ పథకాల అమలును పూర్తి స్థాయిలో నిలిపివేయాల్సి ఉంటుంది. అధికార పార్టీ నేతలు, అధికార పదవుల్లో ఉన్నవారు, ప్రజాప్రతినిధులు ప్రస్తుతం సోమవారం నుంచి సామాన్యులగా మారనున్నారు. అలాగే ప్రభుత్వాధికారులు కూడా ప్రజాప్రతినిధుల పరిధిలో ఉండరు. ప్రచారంలో కూడా ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంది.

**తెలంగాణలో షెడ్యూల్ ఇలా..**

**అక్టోబర్ 9న :** చత్తీష్ ఘడ్, రాజస్తాన్, తెలంగాణ, మీజోరం, మద్యప్రదేశ్ రాష్ట్రాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల

**నవంబర్ 3న :** నోటిఫికేషన్ ..నామినేషన్ల ప్రక్రీయ షూరు

**నవంబర్ 10 :** నామినేషన్లకు ఆఖరి గడువు

**నవంబర్ 13:** నామినేషన్ల పరిశీలిన..తిరస్కరణ

**నవంబర్ 15:** నామినేషన్ల విత్ డ్రా

**నవంబర్ 30:** పోలింగ్

**డిసెంబర్ 3 :** రిజల్ట్

# ఖమ్మం జిల్లాలో రూ.12.40లక్షల భారీగా నగదు పట్టివేత

**(మొదటిపేజీ తరువాయి..)**

స్థానిక పోలీసులు పట్టుకోగా, తల్లాడలో రూ.5లక్షలు, కొణిజర్లలో రూ.2.40లక్షలను పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు.ఎన్నికల కోడ్ అమలు కావడంతో వైరాలోని మధిర క్రాస్ రోడ్డు సెంటర్ లో వైరా ఎస్సై మేడా ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేపట్టగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పశ్చిమగోదావరి జిల్లా మాజీ చైర్మపర్సన్ ఇమ్మని రాజేశ్వరి కారులో రూ.5లక్షలు ఉండగా వైరా పోలీసులు పట్టుకున్నారు. పశ్చిమగోదావరి నుంచి హైదరాబాద్ కు వెళ్తున్న ఆమె కారును పోలీసులు పరిశీలించగా రూ.5లక్షల నగదు లభించింది. దీంతో పోలీసులు ఆ నగదుకు సంబంధించిన కాగితాలు ఏమి లేకపోవడంతో పోలీసులు సీజ్ చేశారు.

## టీడీపీ హాయంలో జడ్పీచైర్మన్‌గా పనిచేసిన రాజేశ్వరరి

పశ్చిమగోదావరి జిల్లా, కోయిలగూడెం మండలం డిప్పు కాయలపల్లి గ్రామానికి చెందిన ఇమ్మని రాజేశ్వరి టీడీపీ తరుపున గత ప్రభుత్వం హాయంలో జడ్పీచైర్మన్ గా పనిచేశారు. పదవికాలం అనంతరం ఆమె ప్రస్తుతం హైదరాబాద్ లో నివాసం ఉంటున్నారు. ఇటీవలే స్వగ్రామం వచ్చిన ఆమె తిరిగి ఇంటికి వెళ్తున్నారు. ఆ నగదును వ్యవసాయ పనుల నిమిత్తం బ్యాంకులోని తన లాకర్ లో ఉన్న నగదును తీసుకుని హైదరాబాద్‌కు తీసుకెళ్తున్నట్లుగ ఆమె చెబుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఎన్నికల కోడ్ నిబంధనల ప్రకారం రూ.50వేల కంటే ఎక్కువ ఏ ఒక్కరి వద్ద ఉన్న వాటిని సీజ్ చేసే అవకాశం ఉంది. అందుకే పోలీసులు ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.5లక్షలు తీసుకెళ్తున్న సందర్భంగా ఆమె నగదును సీజ్ చేసినట్లు ఎస్ఐ మేడా ప్రసాద్ తెలిపారు. అయితే ఎన్నికల కోడ్ వచ్చిన గంటలోపే తనిఖీలు చేసి రూ.5లక్షలను పట్టుకోవడంతో ఒక్కసారిగా రాజకీయ నాయకులు ఉలిక్కిపడినట్లైంది.

## జిల్లా వ్యాప్తంగా తనిఖీలు

రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. జిల్లా వ్యాప్తంగా పోలీసులు తనిఖీలు చేస్తున్నారు. మండల కేంద్రాల్లో, నగరం, పట్టణాల్లో అత్యవసరంగా తనిఖీ కేంద్రాలను ఓపెన్ చేశారు. ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేసి తనిఖీలు చేయిస్తున్నారు.

## తల్లాడలో రూ. 5 లక్షల నగదు పట్టివేత..

ఖమ్మంజిల్లా తల్లాడలో రూ. 5 లక్షల రూపాయల నగదును తల్లాడ పోలీసులు పట్టుకున్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో తల్లాడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పి. సురేష్ ఆధ్వర్యంలో తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్లో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా ద్విచక్ర వాహనంపై ఓ వ్యక్తి ఐదు లక్షలు తీసుకెళ్తుండగా పట్టుబడ్డాడు. ఆ నగదుకు సంబంధించిన ఎటువంటి పత్రాలు లభించకపోవడంతో నగదును సీజ్ చేశారు. ఈ తనిఖీల్లో తల్లాడ పోలీస్ ఉన్నారు.

## కొణిజర్లలో రూ.2.40లక్షలు

కొణిజర్ల మండల కేంద్రంలో పోలీస్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీలలో కారులో ఎలాంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న రెండు లక్షల నలభై వేల నగదును పోలీసులు పట్టుకున్నారు. కల్లూరు వైపు నుండి ఖమ్మం వెళ్తున్న కారు 2, లక్షల 40 వేల రూపాయల నగదును సీజ్ చేసిన పోలీసులు పట్టుకున్నారు.

## ఖమ్మంలో 15 కిలోల గంజాయి పట్టివేత

ఖమ్మం జిల్లాలో పోలీసులు ముమ్మర తనిఖీల్లో భాగంగా భారీగా గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఖమ్మం నగరంలోని ఎఫ్సీఐ గొడౌన్ వద్ద ఎక్సైజ్ అధికారుల తనిఖీల్లో 15 కిలోల గంజాయి పట్టుకున్నారు. బీహార్ కు చెందిన వ్యక్తిపై కేసు నమోదు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. గంజాయి విలువ సుమారు 4 లక్షలు ఉండొొచ్చని ఎక్సైజ్ అధికారుల అంచనా వేస్తున్నారు.

# కామ్రేడ్లతో కాంగ్రెస్ దోస్తీ

- సీట్ల సర్దుబాటు చర్చలు సఫలం
- చేరో రెండు సీట్లకు అంగీకరించిన సీపీఐ, సీపీఎం
- భద్రాచలం, మిర్యాలగూడెం సీపీఎంకు కేటాయింపు..?
- కొత్తగూడెం, మునుగోడు సీట్లు సీపీఐకి కేటాయింపు
- చర్చల సఫలంతో సంతోషంలో కామ్రేడ్స్

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)


కమ్యూనిస్టు పార్టీలతో కాంగ్రెస్ దోస్తీకి సిద్దమైయ్యాయి.. ఈ మూడు పార్టీల మధ్య సీట్ల ఒప్పందం కుదిరింది. ఈ మేరకు సోమవారం జరిగిన చర్చలు సఫలమైయ్యాయి.. చేరో రెండు స్థానాలను ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ అంగీకరించగా, కమ్యూనిస్టులు కూడా అందుకు అంగీకారం చెప్పడంతో కామ్రేడ్స్, కాంగ్రెస్ దోస్తీ బలపడినట్లైంది. దీంతో రాబోయే ఎన్నికల్లో ఈ మూడు పార్టీలు కలిసి పోటీ చేయనున్నాయి. పూర్తి వివరాల్లోకి వెళ్తే తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో పోటీ చేసేందుకు సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ పార్టీల మధ్య ఒప్పందం కుదిరింది. గతం కొద్ది నెలల క్రితం మునుగోడు ఎన్నికల్లో అధికారపార్టీతో దోస్తీ కట్టిన సీపీఎం, సీపీఐ పార్టీలో అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కలిసి పనిచేస్తామని ధీమా వ్యక్తం చేశాయి. కానీ సీఎం కేసీఆర్ కమ్యూనిస్టులతో దోస్తీకి కటీఫ్ చెప్పడంతో చేసేది లేక కమ్యూనిస్టులు కాంగ్రెస్ దోస్తీకి సిగ్నల్ ఇచ్చాయి. కాగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు మక్కువ చూపిన కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టులతో దోస్తీకి పచ్చజెండా ఊపింది. దీంతో కొద్ది రోజుల పాటు చర్చలు జరగ్గా, సీపీఐ 5 స్థానాలను ఇవ్వాలని, సీపీఎం 4 స్థానాలు ఎమ్మెల్యే, ఒక ఎమ్మెల్సీ ఇవ్వాలని డిమాండ్ పెట్టాయి. దీంతో చర్చలు జరుగుతున్న తరుణంలో చేరో రెండు స్థానాలను కేటాయిస్తామని కాంగ్రెస్ తెల్చి చెప్పిగా, కమ్యూనిస్టులు



కొంత మొండికేయడంతో కాంగ్రెస్ వదులుకునేందుకు సిద్దమైంది. ఈ క్రమంలో సీపీఎం, సీపీఐ పార్టీ రాష్ట్ర నాయకత్వం మరోసారి అత్యవసరంగా సమావేశం నిర్వహించుకుని కాంగ్రెస్ ప్రతిపాధనలకు ఒకే చెప్పింది. అయితే నియోజకవర్గాల కేటాయింపు విషయంలో మరోసారి గందరగోళం ఏర్పడింది. సీపీఎం పార్టీ పాలేరు, భద్రాచలం, మిర్యాలగూడెం స్థానాల్లో ఏవైనా రెండు కేటాయించాలని కోరగా, సీపీఐ పార్టీ కొత్తగూడెం, మునుగోడు, వైరా స్థానాల్లో రెండు కేటాయించాలని కాంగ్రెస్ ముందు ప్రతిపాదనలు పెట్టారు. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కచ్చితంగా ఒక స్థానం ఉండాలని కోరారు. దీంతో కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘంగా చర్చలు నిర్వహించి చివరికి సీపీఎం కు భద్రాచలంతో పాటు మిర్యాలగూడెం, సీపీఐ పార్టీకి కొత్తగూడెంతో పాటు మునుగోడు సీటును కేటాయించేందుకు అంగీకరించినట్లు సమాచారం. అయితే భద్రాచలంలో కాంగ్రెస్ పార్టీకి సిట్టింగ్ సీటు కాగా భద్రాచలం ఎమ్మెల్యే పోడెం వీరయ్య పరిస్థితి ఏంటనేది..? ప్రశ్నార్థకంగా మారింది..

## పోడెం వీరయ్య పరిస్థితి ఏంటీ..?

భద్రాచలం, పాలేరులో ఏదో ఒక స్థానాన్ని కేటాయించాలని సీపీఎం పట్టుబట్టగా చివరికి భద్రాచలం ను వదిలేసేందుకు సిద్దమైన కాంగ్రెస్ పార్టీకి మరో తలనొప్పి వచ్చిపడింది. భద్రాచలం నియోజకవర్గానికి పోడెం వీరయ్య ప్రస్తుతం ఎమ్మెల్యేగా పనిచేస్తున్నారు. అధికార పార్టీ నుంచి ఎంత ఒత్తిడి వచ్చినప్పటికి ఆయన పార్టీ మారలేదు. పైగా సీఎం కేసీఆర్ పై పోలీస్ స్టేషన్ లో చీటింగ్ కేసు పెట్టారు. అంతే కాకుండా భద్రాచలంలో పార్టీని బతికించుకుంటూ, రక్షించుకుంటూ వస్తున్నారు. ప్రస్తుతం పార్టీ ఫుల్ స్టాంగ్ గా ఉంది. అయితే అలాంటి భద్రాచలం స్థానాన్ని సీపీఎం కు కేటాయించినట్లు వస్తున్న ప్రచారాన్ని భద్రాచలం కాంగ్రెస్ పార్టీ నాయకులు తిప్పికొట్టే ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ కు సిట్టింగ్ స్థానమైన భద్రాచలంను ఎలా సీపీఎంకు కేటాయిస్తారని అక్కడ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర కాంగ్రెస్ అదిష్టానంపై అగ్రహించినట్లు తెలిసింది. దీంతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సీపీఎంకు బుజ్జగించే పనిలో పడినట్లు సమాచారం. భద్రాచలం మినహా ఏ నియోజకవర్గం ఇవ్వమని అడిగినా ఇస్తామని చెప్పినట్లు తెలుస్తోంది. అయితే భద్రాచలం బదులుగా పాలేరు ఇవ్వాలని కోరినట్లు తెలుస్తోంది. దీంతో పాలేరుకు ఇప్పటికే పార్టీలో చేరిన వారికి కేటాయించడం జరిగిందన్నారు. మరో స్థానాన్ని కోరుకోవాలని కాంగ్రెస్ పార్టీ మరో ప్రతిపాదనను పెట్టినట్లు తెలుస్తోంది. కాగా ఈ అంశంపై సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ అత్యవసరంగా సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం. అయితే కమ్యూనిస్టులతో పొత్తు చర్చలు సఫలమైనప్పటికి.. దేవుడు వరమిచ్చిన, పూజారి వరమివ్వని చందంగా తయారైంది. చూద్దాం సీపీఎం రాష్ట్ర కమిటీ అడుగు వెనక్కి వేసి మరో నియోజకవర్గం తీసుకుంటారా..? లేదంటే కచ్చితంగా భద్రాచలం కోసం పట్టుబడతారా..? అనేది వేచి చూడాల్సిందే..?



# ఇల్లందులో పలు కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక



**ఇద్దరు వార్డు మెంబర్ల తో సహా 165 కుటుంబాలు కాంగ్రెస్ గూటికి**

**కాంగ్రెస్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటాం: కోరం**

(ఇల్లెందు-విజయం న్యూస్):

కాంగ్రెస్ పార్టీతోనే ప్రతీ పేదవానికి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతాయని భద్రాద్రికొత్తగూడెం జిల్లా జడ్పీచైర్మన్ కోరం కనకయ్య తెలిపారు. ఇల్లెందు మండల పార్టీ అధ్యక్షుడు పులి సైదులు అధ్యక్షతన ఇల్లందు మండలం, పూబెల్లి, దండగుండాల, గ్రామాలకు చెందిన పలు కుటుంబాలు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ లో చేరారు. జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. పూబెల్లి గ్రామ పంచాయతీకి చెందిన165 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరాయి. కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ పెద్దలు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు పథకం ద్వారా భూస్వాములకు లాభం చేకూరుతుందే తప్ప చిన్న సన్నకారు రైతులకు మాత్రం ఎటువంటి ప్రయోజనం లేదన్నారు.నిజంగా రైతు మెలుకోరుకునే ప్రభుత్వమే అయితే పండించిన పంటకు గిట్టుబాటు ధర,విపత్తుల కారణంగా పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందజేసి ఆదుకోవాలని అన్నారు.మారుమూల ప్రాంతాల్లో నివసించే మాలాంటి వారికి కనీస అవసరాలైన విద్యా,వైద్యం లాంటివి కూడా అందని ద్రాక్షగా మారాయని ఆవేదన వ్యక్తంచేశారు. బీ ఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులు మాత్రం హామీలు ఇవ్వడంలో గొప్ప,ఆచరణలో మాత్రం దిబ్బ అని ఎద్దేవా చేశారు.గెలిచినా, ఓడినా ప్రజల మధ్యలో ఉంటూ,అనునిత్యం అందుబాటులో ఉండే కోరం కనకయ్య వెంట ఇకపై తమ ప్రయాణం అంటూ,రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఇల్లందు నియోజకవర్గంలో బారీ మెజారిటీతో గెలిపించేందుకు అహర్నిశలు శ్రమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్. అనసూర్య, పట్టణ అధ్యక్షుడు దొడ్డా డానియెలు, మండల ప్రధాన కార్యదర్శి అరెం కిరణ్, సర్పంచులు కల్తీ పద్మ, పాయం స్వాతి, తాటి చుక్కమ్మ, పాయం లలిత, ఎంపీటీసీ మండల రాము,పూనెం సురేందర్,పాయం కృష్ణప్రసాద్,మాజీ ఎంపీపీ వెంకటమ్మ,వార్డు మెంబర్లు మచ్చ సమ్మక్క, చీమల బక్కయ్య, కల్తీ రాంబాబు, మహిళా నాయకురాలు బానోత్ శారద, కాంగ్రెస్ పార్టీ నేతలు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాస రావు,కోరం సురేందర్, ఐలయ్య, నెల్లూరి సైదులు,తాటి బిక్షం, ముక్తి కృష్ణ, కాకటి భార్గవ్, ఆముదాల ప్రసాద్, రావూరి సతీష్, ప్రసన్న కుమార్ యాదవ్, బక్కతట్ల వెంకన్న,పాయం ఆంజనేయులు, యువజన నాయకుడు శ్రీకాంత్, గ్రామ పెద్దలు మచ్చ లక్ష్మి నారాయణ,కల్తీ స్వామి,ఈసం భాస్కర్,చీమల శివ,చీమల కృష్ణమూర్తి, మాడే జగ్గయ్య,చీమల పొట్టెయ్య,తదితరులు పాల్గొన్నారు..





# నేడు కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా విడుదల

**- 65 మందితో తొలిజాబితాను సిద్ధం చేసిన ఏఐసీసీ**
**- హాట్..హాట్‌గా సాగిన స్క్రీనింగ్ కమిటీ అత్యవసర సమావేశం**
**- ఏ క్షణమైనా ప్రకటన వచ్చే అవకాశం**
**- ఆసక్తిగా ఎదురుచూస్తున్న కాంగ్రెస్ శ్రేణులు**

(హైదరాబాద్-విజయం న్యూస్)

ఎన్నికల సమయం ముంచుకోస్తున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ వేగం పెంచింది.. అభ్యర్థులను ప్రకటించేందుకు కసరత్తు చేస్తోంది.. ఇప్పటికే అభ్యర్థుల జాబితా విషయంలో ఆలస్యం చేసిన కాంగ్రెస్ అధిష్టానం.. మరింత ఆలస్యం చేస్తే ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని భావించి వేగం పెంచింది.. అందులో భాగంగానే సోమవారం కేంద్ర ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ అత్యవసర సమావేశం నిర్వహించారు. ప్రధాన అభ్యర్థుల జాబితాను ఖారారు చేసిన స్క్రీనింగ్ కమిటీ, ఇద్దరు పోటీ పడే నియోజకవర్గాలపై కసరత్తు చేస్తోంది.. అందులో కొంత మందిని ఒప్పించి, బుజ్జగించి సింగిల్ పేర్లకు తీసుకొచ్చిన స్క్రీనింగ్ కమిటీ సుమారు 65 నుంచి 72 మంది అభ్యర్థుల పేర్లను ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఎంపిక చేసిన అభ్యర్థులను ప్రకటించాలని కాంగ్రెస్ అగ్రనేతలు భావిస్తున్నారు. అందులో భాగంగానే ఇప్పటి వరకు సింగిల్ పేరు ఉన్న వాటిని మొదటి లిస్ట్ లో ప్రకటించాలని నిర్ణయించింది. మంగళవారం అర్థరాత్రి సమయానికి మొదటి లిస్ట్ ను ప్రకటించే అవకాశం ఉంది. పదికి పైగా



అభ్యర్థులు పోటీ పడుతున్న, పోటీ తీవ్రంగా ఉన్న నియోజకవర్గాలు మినహా మిగిలిన వాటిని ప్రకటించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. టిక్కెట్ రాని వారిని బుజ్జగించేందుకు ప్రత్యేక టీమ్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. అందులో రాష్ట్ర కమిటీ సభ్యులతో పాటు ఏఐసీసీ అగ్రనేతలు ఉన్నట్లు తెలుస్తోంది. ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే ఆధ్వర్యంలో ఈ కమిటీ పనిచేసే అవకాశం ఉంది.

**65 నుంచి 72మందితో మొదట విడత**

తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం అభ్యర్థుల ప్రకటనపై దృష్టి సారించింది. 119 నియోజకవర్గాలకు గాను 65 నుంచి 72 నియోజకవర్గాలకు అభ్యర్థులను ఒక పేరుతో సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్ర స్క్రీనింగ్ కమిటీ ఆధ్వర్యంలో కొన్ని సింగిల్ పేర్లను పంపించగా, కేంద్ర స్క్రీనింగ్ కమిటీ ఆధ్వర్యంలో కొన్ని నియోజకవర్గాలకు సింగిల్ పేర్లను ఖరారు చేసి ఏఐసీసీ అగ్రనేతలకు పంపించినట్లు తెలుస్తోంది. మొదటి విడతగా ఆయా నియోజకవర్గాల అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది. మిగిలిన నియోజకవర్గాల్లో ఇద్దరు నుంచి ముగ్గురు పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. అందుకే వాటిని రెండవ విడతలో ప్రకటించే అవకాశం ఉంది. మొదటి విడతలో ఉమ్మడి జిల్లాకు 5 నుంచి 6పేర్లను ప్రకటించే అవకాశం కన్పిస్తోంది.. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, వర్కింగ్ ప్రెసిండెంట్ మదుయాష్కి, పొన్నాల లక్ష్మయ్య, ప్రస్తుత ఎమ్మెల్యేలు సీతక్క, పోడెం వీరయ్య, జగ్గారెడ్డి తో పాటు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్లను ప్రకటించే అవకాశం ఉంది. ఖమ్మం జిల్లాలో కొత్తగూడెం, పాలేరు, ఖమ్మం, సత్తుపల్లిలతో పాటు మరో మూడు నియోజకవర్గాలను ప్రకటించే అవకాశం ఉంది. గిరిజన స్థానాలు, దళిత స్థానాల్లో ఒక్కొక్కటి ప్రకటించే అవకాశం ఉంది. వరంగల్ జిల్లాలో కూడా ఐదు నుంచి ఏడు స్థానాలను ప్రకటించే అవకాశం ఉంది. వరంగల్ జిల్లాలో ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆయన సతిమణి పద్మావతి, కొమట్ రెడ్డి వెంకట్ రెడ్డి, అద్దంకి దయాకర్, నకిరికల్ వేముల వీరయ్య లతో పాటు సూర్యపేట ను కూడా ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అదిలాబాద్ లో ప్రేమ్ సాగర్ తో పాటు మరి రెండు స్థానాలను పైనల్ చేసే అవకాశం ఉంది. అయితే అభ్యర్థులు ప్రకటన ఎప్పుడు వస్తుందోనన్న ఆందోళనలో పార్టీ శ్రేణులు చాలా ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. త్వరగా ప్రకటిస్తే బాగుండును అంటూ కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

# షెడ్యూల్ విడుదలతోనే కోడ్ అమలు

## ఎన్నికల కోడ్ ప్రకటించిన తర్వాత..ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు

## అన్ని బంద్.. ఎన్నికల ప్రచారమే ఇంకా

(ఖమ్మంప్రతినిధి -విజయం న్యూస్)

కేంద్ర ఎన్నికల సంఘం దేశంలోని ఐదు రాష్ట్రాలకు ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రంతో పాటు మరో నాలుగు రాష్ట్రాలకు ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేయగా, తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30న పోలింగ్, డిసెంబర్ 3న ఫలితాలు వెల్లడించనున్నట్లు సీఈసీ ప్రకటించారు. దీంతో షెడ్యూల్ విడుదలైన సందర్భంగా ఎన్నికల కోడ్ అమలైనట్లుగా సీఈసీ ప్రకటించింది. అయితే ఎన్నికల కోడ్ అమలు కావడంతో ఎలాంటి పనులు చేయకూడదనే విషయంపై విజయం పత్రిక ప్రత్యేక కథనం అందిస్తోంది.

**1.అధికార పార్టీ నేతలు అధికార దుర్వినియోగానికి పాల్పడకూడదు. పార్టీ పనులకు పాలన యంత్రాగాన్ని వినియోగించుకోకూడదు.**

**2.అధికార పర్యటనలు, పార్టీ ప్రచార పర్యటనలు రెండూ కలిపి ఉండకూడదు.**

**3.ముఖ్యమంత్రితో సహా ఎవరైనా సరే హెలికాప్టర్‌తోపాటు ఇతర ప్రభుత్వ వాహనాలను ఉపయోగించకూడదు. ఇంటి నుంచి కార్యాలయానికి, కార్యాలయం నుంచి ఇంటికి తప్ప మరే ఇతర పనులకు ప్రభుత్వ వాహనాలను ఉపయోగించకూడదు.**

**4.సెక్యూరిటీ వాహనాల్లోనూ మూడు కంటే ఎక్కువ వాడితే దాన్ని ఎన్నికల వ్యయం కింద సంబంధిత పార్టీ చూపించాలి.**

**5.ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుంచి ఎన్నికల వ్యయం అమల్లోకి వస్తుంది.**

**6.ప్రభుత్వ వసతి గృహాలు, సభాస్థలిలు, హెలిప్యాడ్‌లు... తదితర సౌకర్యాలను కేవలం అధికారపార్టీ వారి వినియోగానికే కాకుండా ఇతర పార్టీలకూ అవకాశం కల్పించాలి.**

**7.పత్రికల్లో, టీవీల్లో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ప్రచారానికి ప్రకటనలు ఇవ్వకూడదు.**

**8.టీవీల్లో ప్రకటనలు ఇచ్చే ముందు దానికి సంబంధించిన సీడీని ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన కమిటీకి చూపించి, అనుమతి పొందాలి.**

**9.ఎన్నికల నియమావళి వెలువడ్డాక ఎలాంటి గ్రాంట్లు, చెల్లింపులు చేయకూడదు.కొత్త పథకాలు ప్రకటించకూడదు.**

**శంకుస్థాపనలు చేయకూడదు.రహదారుల నిర్మాణం, తాగునీటి వసతులపై హామీలు ఇవ్వకూడదు.**

# ఖమ్మంలో టీడీపీ నిరసన సెగ

## వంటా వార్పు కార్యక్రమం చేపట్టిన తెలుగుతమ్ముళ్లు

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఏపీ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టుకు నిరసనగా ఖమ్మం జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం ఎదుట వంటావార్పు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంట్ కమిటీ ఆధ్వర్యంలో జరుపుకున్నారు. ముందుగా కార్యాలయం ఎదుట బైఠాయించి వంటావార్పు కార్యక్రమాలు చేస్తూ రహదారిపై కూర్చొని సీఎం జగన్ డౌన్ డౌన్ (వ్వూ వాంట్ జస్టిస్) అని నినాదాలు చేస్తూ ఏపీ ప్రభుత్వం మాజీ సీఎం చంద్రబాబును అక్రమంగా అన్యాయంగా రాజ్యాంగం ఉల్లంగన చేసి అరెస్టు చేసిందని తక్షణమే న్యాయ విచారణ చేసీ చట్టాన్ని రక్షించి విడుదల చేయాలని అన్నారు, ఆంధ్రప్రదేశ్ లో రౌడీల పాలన రాజ్యమేలుతుందని రౌడీల పాలనలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే వైసీపీ ప్రభుత్వాన్ని రద్దు చేసి రాష్ట్రపతి పాలన విధించాలని అని అన్నారు, లేనట్లయితే ప్రజలు తిరగబడే రోజులు దగ్గరలో ఉన్నాయని 2024లో వైసీపీ ప్రభుత్వానికి కచ్చితంగా బుద్ధి చెబుతారని అన్నారు, ఈ కార్యక్రమంలో కేతినేని హరీష్, కొండబాల కర్ణాకర్, మల్లంపాటి అప్పారావు, మందపల్లి కోటి, చుండూరు రాజేశ్వరి, మందపల్లి రజినీ, కామ అనిత, చేతుల నాగేశ్వరరావు, నాగార్జున శ్రీనివాస్, మంద వెంకటనారాయణ, మీగడ రామారావు, కోనేరు రాణి, రాతికొండ అశోక్, చిరుమామిల్ల రవి, పద్మనాభం నారాయణరావు, కొలికొండ మురళి, కర్నాటి అశ్విని కుమార్, నల్లమల రంజిత్, దామ శ్రీను, ఆర్య ప్రసాద్, నల్లమల శ్రీనివాస్, రేమల్ల వెంకన్న, పాలడుగు కృష్ణప్రసాద్, చింతనిప్పు నాగేశ్వరరావు, తుల్లూరి మోహనరావు, బి.వి రాఘవులు, పాల్వంచ రామారావు, టీ.వీ రాజు, కర్నాటి సీతారాములు, దొబ్బల మొరలి, చావ అజయ్, గద్దె నాగేశ్వరరావు, కన్నేటి పృథ్వి, కూచిపూడి జై, నాగండ్ల లక్ష్మణ్, కొల్లు పూర్ణ, బైరు అప్పారావు, నున్న తాజుద్దీన్, కాసాని బ్రహ్మం, వడ్డురి బాబు, తాళ్లూరి నారాయణరావు, జక్కంపూడి రామంజయ్య, నల్లమోతు సత్యనారాయణ, సూర్యదేవర నాగమణి, త్రిపుర, ప్రభావతి, పావని, విజయలక్ష్మి, నారపనేని శంకర్, చల్లగుండ్ల రమేష్, చావా నరేందర్, సోలా శేషగిరి, రావెళ్ళ అనంతరామయ్య, ఏపూరి భద్రం, ఓట్ల జగన్, వడ్లమూడి విద్యాసాగర్, వీవెల వీర నారాయణ, తధితరులు పాల్గొన్నారు.



# పాలేరుకు 'తుమ్మల'..ఖమ్మంకు 'పొంగులేటి'

- పినపాకకు 'పోడెం'..?
- కొత్తగూడెంకు కూనంనేని
- ఖరారైన సీట్ల సర్దుబాటు
- ఖమ్మంలో ఆసక్తికరంగా మారుతున్న రాజకీయాలు





(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాజకీయాలు రసవత్తరంగా మారాయి.. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించగా, ప్రతిపక్ష పార్టీల అభ్యర్థుల ప్రకటన మాత్రం అశావాహులను కలవర పెడుతుందనే చెప్పాలి.. నువ్వా..నేనా అన్నట్లుగా సాగుతున్న అభ్యర్థలు ఎంపిక ప్రక్రీయలో రోజుకో మలుపు తిరుగుతూ రాజకీయ విశ్లేషకులకే అందనంత విధంగా రాజకీయ సమీకరణాలు మారిపోతున్నాయి.. రాష్ట్ర వ్యాప్తంగా ఒక విధమైన పరిస్థితి ఉంటే.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మరో రకంగా రాజకీయ సమీకరణాలు మారిపోతున్నాయి.. గత కొద్ది నెలల క్రితం కాంగ్రెస్ పార్టే లేదనుకున్న ప్రజలకు, తుమ్మల, పొంగులేటి చేరికతో బలపడిగా, ఇప్పటి వరకు ఒంటరిగా ఉన్న కాంగ్రెస్ పార్టీకి కమ్యూనిస్టుల అండ దొరకడంతో రాజకీయ సమీకరణాల్లో పెనుమార్పులు ఏర్పడ్డాయి.. అంటే మాములు మార్పులు కాదు.. సిట్టింగ్ ఎమ్మెల్యేను సైతం మార్చే రసవత్తర రాజకీయమార్పులకు కేరాఫ్ అడ్రస్ గా మారింది.. జనబలం కల్గిన నేతల చేరికతో బలపడిన కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టుల కలియకతో మరింత బలపడిందనే చెప్పాలి.. అయితే సీట్ల సర్దుబాటు విషయంలో పార్టీ అధిష్టానానికి తలకుమించిన భారంగా మారింది.. అయినప్పటికి చాలా నేర్పుగా, ఓర్పుగా సీట్లను సర్దుబాటు చేసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ అత్యంత తెలివిగా రాజకీయాలను మలుపుతిప్పుతుందనడంలో సందేహమే లేదు.

## ఖమ్మంకు పొంగులేటి.. పాలేరు తుమ్మల

ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు టిక్కెట్ల కేటాయింపు విషయంలో గందరగోళం ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సర్వేలో పాలేరు నియోజకవర్గానికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ఖమ్మం నియోజకవర్గానికి తుమ్మల నాగేశ్వరరావు అయితే కచ్చితంగా రెండు సీట్లు గెలుస్తారని రిపోర్ట్ రావడంతో అదిష్టానం ఆ విధంగా సీట్లను సర్ధుబాటు చేయాలని భావించింది. పొంగులేటి మాత్రం కొత్తగూడెంలో పోటీ చేసేందుకు అసక్తి చూపించారు. కానీ మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాలేరు నియోజకవర్గంపై పట్టువీడకపోవడం, కొత్తగూడెం నియోజకవర్గానికి సీపీఐకి కేటాయించడంతో తప్పని పరిస్థితుల్లో సర్దుబాటు చేయాల్సి వచ్చింది.. దీంతో పాలేరు నియోజవర్గానికి తుమ్మల నాగేశ్వర రావుకు, ఖమ్మం నియోజకవర్గానికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, కొత్తగూడెం నియోజకవర్గాన్ని కూనంనేని సాంబశివరావుకు కేటాయించడం జరిగినట్లు ప్రచారం జరుగుతోంది.. దాదాపుగా ఈ సీట్లు కేటాయింపు జరిగినట్లు విశ్వసనీయ సమాచారం.

## పాయం వెంకన్నకు ట్రబుల్ షాక్

కాంగ్రెస్ పార్టీలో సీటు దక్కే వరకు..బీఫామ్ వచ్చే వరకు అభ్యర్థి ఎవరనేది ప్రకటించడం కష్టతరమైన విషయమే.. పినపాక నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పనిచేసిన పాయం వెంకటేశ్వర్లకు కాంగ్రెస్ పార్టీ ట్రబుల్ షాక్ ఇచ్చినట్లుగానే తెలుస్తోంది. సీపీఐ పార్టీ వీడి వైసీపీ పార్టీలో చేరిన పాయం వెంకటేశ్వర్లు ఆ తరువాత బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తిరిగి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పినపాక నియోజకవర్గ అభ్యర్థిత్వాన్ని కోరుకుంటున్న పాయం వెంకటేశ్వర్లకు ఆ టిక్కెట్ దాదాపుగా ఖరారైనట్లుగా ప్రచారం జరిగింది. అయితే ఎన్నికల షెడ్యూల్ వచ్చిన రోజునే పాయంకు కాంగ్రెస్ దిమ్మతిరిగే షాక్ ఇచ్చిందని తెలుస్తోంది. కమ్యూనిస్టులకు భద్రాచలం టిక్కెట్ కేటాయించడంతో భద్రాచలం ఎమ్మెల్యేను పినపాకకు పంపించేందుకు కాంగ్రెస్ యోచన చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో ఇప్పటి వరకు పినపాకను నమ్ముకుని ప్రచారం చేసిన పాయం వెంకటేశ్వర్లను ఎక్కడ భర్తి చేస్తారనే విషయంపై కన్ఫ్యూజన్ గా ఉంది. పాయం వెంకటేశ్వర్లకు టిక్కెట్ ఇస్తారా..? లేదా..? ఇవ్వాలనుకుంటే ఎక్కడ ఏర్పాటు చేస్తారనే విషయంపై కొంత గందరగోళాన్ని తలపిస్తోంది. చాలా ఉత్కంఠగా మారిన సీట్ల సర్ధుబాటు యమయమీలను సైతం మార్చేయలగదని మరోసారి నిరూపించింది. మొత్తానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీట్ల సర్ధుబాటు కాంగ్రెస్ అదిష్టానానికి తలనొప్పిగా మారినట్లు తెలుస్తోంది.. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఇంకేన్ని షాక్ లు ఇవ్వబోతుందో చూడాల్సిందే..?

### పోడెం వీరయ్యకు షాక్

భద్రాచలం ఎమ్మెల్యే పోడెం వీరయ్యకు కాంగ్రెస్ పార్టీ ఊహించని షాక్ ఇచ్చినట్లు తెలుస్తోంది.. కమ్యూనిస్టు పార్టీలతో పొత్తులు పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ భద్రాచలం స్థానాన్ని సీపీఎం కు కేటాయించినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో కాంగ్రెస్ పార్టీకి సిట్టింగ్ స్థానమైన భద్రాచలంను సీపీఎంకు వదిలేయాల్సి వచ్చింది. కాగా భద్రాచలం ఎమ్మెల్యే మరో నియోజకవర్గానికి బదిలీ కావాల్సిన పరిస్థితి ఏర్పడింది.. దీంతో కాంగ్రెస్ పార్టీకి బలమైన నియోజకవర్గంగా పేరొందిన పినపాక నియోజకవర్గంలో పోడెం వీరయ్యను పోటీ చేయించాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఈ మేరకు వీరయ్యకు సాంకేతాలు ఇచ్చినట్లుగా తెలుస్తోంది. అయితే పోడెం వీరయ్య ఈ విషయంపై కొంత అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. అయితే సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సర్ది చెప్పి ఒప్పించినట్లు సమాచారం. దీంతో పోడెం వీరయ్య ఇక పినపాక నుంచి పోటీ చేయాల్సి ఉంది.



# ఖమ్మంలో తమిళనాడు ఎక్స్ ప్రెస్‌కు హాల్టింగ్..

- ఎంపీ వద్దిరాజు వినతికి స్పందన

ఖమ్మం, అక్టోబర్9 (విజయంన్యూస్):

ఖమ్మం నుంచి తమిళనాడు వెళ్లే ప్రయాణికుల చిరకాల కోరిక నెరవేరింది. న్యూఢిల్లీ నుంచి మద్రాస్ వరకు నడిచే తమిళనాడు ఎక్స్ ప్రెస్‌కు ఖమ్మం రైల్వే స్టేషన్‌లో హాల్టింగ్ సౌకర్యం కల్పించారు. ఈ మేరకు రైల్వే ఉన్నతాధికారుల నుంచి సంబంధిత స్టేషన్ల కు ఉత్తర్వులు అందాయి. ఇప్పటి వరకు ఈ ట్రైన్ కు కేవలం విజయవాడ, వరంగల్ లో మాత్రమే హాల్టింగ్ ఉండేది. తాజాగా ఖమ్మం స్టేషన్ లో కూడా హాల్టింగ్ సౌకర్యం కల్పించారు. సోమవారం నుంచే ఈ సదుపాయం అమల్లోకి వచ్చింది. ఇటీవల పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల సందర్భంగా రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఖమ్మంలో పలు రైళ్లు ఆపాలని కోరుతూ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు వినతిపత్రం అందజేశారు. ఖమ్మం పరిసర ప్రాంతాల్లో ఉన్న గ్రానైట్, ఇతర పరిశ్రమల్లో తమిళనాడు కు చెందిన కార్మికులు అధిక సంఖ్యలో పని చేస్తుంటారని, వీరు తమ గమ్యస్థానాలకు వెళ్లే క్రమంలో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎంపీ రవిచంద్ర కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆ సందర్భంలో మంత్రి ఇచ్చిన హామీ మేరకు తమిళనాడు ఎక్స్ ప్రెస్ ట్రైన్ ఇకపై ఖమ్మం లో ఆగనుంది.



### ఖమ్మం స్టేషన్‌లో రైలు ఆగే సమయాలు

మద్రాసు నుంచి న్యూఢిల్లీ వెళ్లే ట్రైన్ (12621) ప్రతి రోజు తెల్లవారుజామున గం. 5.24 ని. లకు చేరుకుని నిమిషం పాటు వేచి ఉండి 5.25 ని. లకు బయలుదేరుతుంది. ఢిల్లీ నుంచి మద్రాసు వెళ్లే ట్రైన్ (12622) ప్రతి రోజు రాత్రి గం. 8.54 ని. లకు చేరుకుని నిమిషం పాటు వేచి ఉండి 8.55 ని.లకు బయలుదేరుతుంది.



# ఒక్క అవకాశం ఇవ్వండి

## ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను కలిసిన రాయల

(కూసుమంచి -విజయం న్యూస్)

పదేళ్ళపాటు కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేశానని, కార్యకర్తలు, నాయకులకు అండగా ఉన్నానని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఒక్క అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే ని టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు కోరారు. సీట్లు కేటాయింపు జరుగుతున్న నేపథ్యంలో ఢిల్లీ కి వెళ్లిన రాయల నాగేశ్వరరావు ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన్ను శాలువా తో సత్కరించారు. గత పదేళ్ళపాటు పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు తాను చేసిన కృషిని ఆయనకు వివరించారు.ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కార్యకర్తలకు అండగా ఉన్నానని రాబోయే ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలి,కాంగ్రెస్ పార్టీ నుండి తనకు టికెట్ కేటాయించాలని మల్లిఖార్జున ఖర్గే ని ను నాగేశ్వరరావు కోరారు..